చిన్నాడు

చిన్నాడిగురించి కమల అంతగా వ్యథ పొందటానికి, బెంగపెట్టుకోవటానికి, కృంగిపోవటానికి తగిన కారణం లేకపోలేదు. ఆ వ్యథలో రామం కూడా వంతుదారుడేయైనా కమల పొందుతున్న వ్యథ తను పొందటము లేదు. అలా పొందలేకపోవటానికి కారణం— రామంకి చిన్నాడిమీద ప్రేమ లేకపోవటం కాదు. తనుకూడ గుండె జారవిడిస్తే అసలే కృంగిపోతున్న కమల యింకా అధైర్యపడి కృశించిపోతుందేమో నన్న భయంచేత తన గుండె దిట్టపరుచుకోవలసి వచ్చింది.

లేక లేక పుట్టిన ఒక్క నలుసును మొదటినుండి మంచి వాతావరణం, పరిసరం కల్పించి ఉత్తమ ఆదర్శాలు, సంస్కరణ భావాలు నూరిపోసి ఆదర్శపౌరునిగా తయారుచేదామని పెంచుతూ వచ్చిన చిన్నాడి పరిస్థితి అలా తారుమారు అవుతుందని వాళ్ళెప్పుడూ ఊహించలేదు. ఎప్పుడన్నా కమల కాస్త ఎక్కువ గోము చూపిస్తే దానివలన తరువాత పరిణమించపోయే పరిస్థితులను బోధపరిచి తన మార్గానికి త్రిప్పుకునేవాడు రామం. కమలకూడా చిన్నాడి శ్రేయస్సుని, అభివృద్ధిని, అభిలషించేదే కాబట్టి చిన్నాడి విషయంలో రామం భావాలతోనే ఏకీభవించేది.

వాళ్ళ భావాలు, ఆదర్శాలు ఉత్తమమైనవే అయినా వాళ్ళు ఆచరిస్తున్న మార్గం వాళ్ళకి - ముఖ్యంగా రామంకి- మంచిగా కనిపించినా ఆ ఆదర్శాలను గ్రుడ్డిగా ఆచరిస్తున్నారనే సంగతి తెలుసుకోలేక విషమపరిస్థితులను ఎదుర్కోవలసివచ్చింది. చిన్నాడిసంగతి అలా తారుమారు కావటానికి, వాళ్లు "మంచి" అనుకొనే ఆ ఉత్తమ ఆదర్శాలను గ్రుడ్డిగా ఆచరించటమే కారణమైంది.

నానాటికి చిక్కిపోతున్న కమలను చూచి, చిన్నాడిధ్యాసే మనస్సులో పెట్టుకుని బాధపడుతుందని, ఆ సమస్యా పరిష్కార మార్గాలు ఆలోచిస్తున్న రామంకి అసలు విషయం తెలియదు. కమల చిక్కిపోవటానికి కారణం చిన్నాడి విషయం పూర్తిగా కాకపోయినా ఆ వాంతులు, ఆ అన్నం సహించకపోవటం, బట్టి తను దూచాయగా గ్రహించగలిగాడు. తరువాత కమలనోటంబడి ఆ మాటకూడ సిగ్గుతో చెప్పగా విన్నాడు. రామం చాలా సంతోషించాడు. అలా సంతోషించటానికి కారణం తను మరొక పాపకి తండ్రి కాబోతున్నాడని కాదు. ఇప్పుడైనా కమల చిన్నాడివిషయం మరవటానికి అవకాశం కలుగుతుందని ఊహించినట్టే తనకు పుట్టబోయే బుల్లిబుజ్జాయిగురించి గాలిమేడలు కట్టుకుంటూ గతించిన విషయం విస్మరించి, తన ఆరోగ్యాన్ని కోలుకొంటూంది కమల. ఇకముందైనా తన ఆదర్శాలను గ్రుడ్డిగా ఆచరించకుండా మెలకువతో ప్రవర్తించటానికి తగిన కట్టుబాట్లు చేసుకుంటున్నాడు రామం. వేవిళ్ళు పడుతూన్న కమలను చూడటానికి వచ్చిన వాళ్ళమ్మ నాన్నను చూచి, చిన్నాడిని జ్ఞప్తికి తెచ్చుకుని కళ్ళంబడి నీళ్లు త్రిప్పుకుంది. "జరిగిందేదో జరిగిపోయింది, యింకట్టే బాధపడకమ్మా" అని ఓదార్చారు. అయిదు సంవత్సరాల చిన్నాడు కమల రామంల హృదయాలలో మరపురాని వ్యక్తిగా, తలచుకున్నప్పుడల్లా కన్నీటిచుక్కలను సానుభూతిగా పొందగలిగేడు. వాళ్ళకొక ఆదర్శాన్ని బోధపరిచేడు. అంతే.

* * * *

పిల్లల్ని పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులమీద పడేసరికి ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహించటానికి కొన్ని ఆదర్శాలను పాటిద్దామనుకుంటారు. పిల్లల్ని శారీరకంగా, మానసికంగా తమకన్నా ఓమెట్టు పైకెక్కిద్దామనే నిర్ణయం మనస్సులో జరుగుతుంది. కాని ఆ ఆదర్శాలు, నిర్ణయాలు ఆచరణలోకొచ్చేసరికి అవి వికృతరూపాలు ధరిస్తూండటము సహజం. తమ చిన్నాడిని సర్వవిధాల సుగుణవంతునిగా తయారుచేదామనుకున్నారు.

చిన్నాడిని కూపస్థ మండూకంగా ఉంచేకంటే ఊరిలో వింతలు, విశేషాలు చూపించి వాటిగురించి కొంత విజ్ఞానం అతనిలో కలుగచేదామనే తలంపుతో ఆనాడు చిన్నాడితోపాటు పార్కుకి బయలుదేరాడు రామం. రోడ్డుమీద దుకాణాలు, రంగులబట్టలు, తనకు కనిపించే, వినిపించే రంగులు, శబ్దాలగురించి ప్రశ్నలు వేస్తున్నాడు, చిన్నాడు. అటువంటి సమయంలో అతని ఆసక్తిని అణచివేయకుండా ఆ విషయాలనుగురించి కొంత అనుభవం కలుగజేస్తే అవి చిరకాలం జ్ఞాపకముండటానికి అవకాశముంటుందనే వుద్దేశంతో, విసుక్కోకుండా ప్రతీదానికి సమాధానా లిస్తున్నాడు.

కాస్సేపటికి పార్కు చేరుకున్నారు. రామం పేపరు చదువుకొంటూ ఓ అరుగుపైని కూర్చున్నాడు. చిన్నాడు వింతగా వినిపిస్తున్న రేడియోధ్వని ఎక్కడినుంచి వస్తుందో చూదామని తల త్రిప్పాడు.

వైబ్రో
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సంతానమును కలుగజేయుటలో ఈ వైబ్రో మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.
రు 2-8-0
KL
కృష్ణా లేబరేటరీ
బెజవాడ

శ్రీ డొంకిన వెంకటరమణమూర్తి

ప్రక్కనే వున్న ఎర్రమందారపువ్వులు చిన్నాడి అవధానాన్ని ఆకర్షించాయి. తప్పొప్పు విచక్షణా జ్ఞానంలేని చిన్నాడు పువ్వుకోసి "నాన్నా పువ్వు" అంటూ రామం చదువుకు ఆటంకం కలిగించేడు. చిన్నాడు చేసింది తప్పు పనే ఐనా అప్పట్లో వాడిని మెచ్చుకోపోతే బాధ పడతాడని "బావుందిరా" అనేసి వెంటనే అటువంటి తప్పు పనులు చేయటానికి తావీయకూడదని నిశ్చయించి "అలా దొంగతనంగా కోయకూడదు. అది ఎవరిదైతే వారినడిగి కోయాలి" అని కొంచెం మందలించాడు. చిన్నాడు మళ్ళీ పోయి కాస్సేపు గడ్డిలో ఆడుకుని బాగా అలిసి, చమటతో వచ్చి యింటికి పోదామన్నాడు. బాగా చీకటి పడటంమూలాన్ని యింటికి బయలుదేరారు. గంటస్తంభం దగ్గరకు పోయేసరికి రంగు రంగుల విద్యుద్దీపాలు, సోడాబుడ్లు, గంట స్తంభం యివన్నీ చిన్నాడిలో కౌతుక సహజాతి లక్షణాలను రేకెత్తించి ప్రశ్నల ద్వారా బయటికి వస్తున్నయి. రామం మామూలు ప్రకారం సమాధానం చెప్తున్నాడు. ఓ మిఠాయి దుకాణం ముందు ఆగారు. డబ్బులిచ్చి మిఠాయి యిమ్మన్నాడు రామం. వెంటనే చిన్నాడి ప్రశ్న "అదేంట"ని.

వెంటనే రామం ఆదర్శాలన్నీ తన కళ్ళముందు మెరిశాయి. ఎంతోమంది పిల్లలు చిరుతిళ్ళకు అలవాటుపడి అజీర్తి, బల్లవ్యాధులతో బాధపడుతున్నవాళ్లు తన కళ్లముందు ప్రతిబింబించారు. వాళ్ళలా తన చిన్నాడు తయారు కాకుండా మంచి ఆరోగ్యవంతునిగా తయారు చేదామనే వాంఛ కలిగింది. ఎంతోమంది పిల్లలు తల్లిదండ్రుల కట్టుబాట్లు లేకుండా వీధులంబడి ధూళి, దూసరాళ్ళతో నిండివున్న చిరుతిళ్లు కొనుక్కొని వీధులలోనే అసహ్యంగా తింటూ రోగాలపాలవుతున్న పిల్లల్ని తను చూస్తున్నాడు. తన చిన్నాడికి అటువంటి చెడు అలవాట్లు అబ్బకుండా చేదామని ఆశించాడు. ఎంతోమంది పిల్లలు కేవలం చిరుతిళ్లకు అలవాటుపడి పెద్దవాళ్ళైనా కూడా ఆ దురలవాట్లను దూరం చేసుకోలేక సంఘంలో "తిండిపోతులు" అనే చెడుపేరు తెచ్చుకున్నవారు తనకు జ్ఞప్తికి వచ్చారు. తన చిన్నాడు అలా తిండిపోతుగా మారకూడదనే నిశ్చయం తనలో కలిగింది. అది మిఠాయి అని అప్పట్లో చెప్పి, యిచ్చి, రుచిచూపిస్తే ప్రతీ రోజూ అదే కావాలంటాడు. తెచ్చి యివ్వకపోతే మారాం చేస్తాడు. తెచ్చిస్తే జబ్బులపాలవుతాడు. చిరుతిళ్లు అబ్బుతాయి. అలా "కాకుండా అది మందు నాన్నా" అన్నాడు.

"ఎవరికి నాన్నా?"

"దేవుడికి"

"నాకీయవూ?"

"తప్పుబాబూ! మనం తినకూడదు"

"తింటే ఏంనాన్నా?"

"చచ్చిపోతారు"

"మరి దేముడు చచ్చిపోడా నాన్నా?"

"ఊహుఁ-దేముడు చచ్చిపోడు దేముడికి ముసలితనం లేదు. దేముడికి చావు పుట్టుకలు లేవు. దేవుడికి జబ్బులు రావు. దేముడు సర్వాంతర్యామి." ఇలా ఏదో దేముడిగురించి చిన్నాడి ఊహకు అందకుండా చెప్పుకుపోతున్నాడు.

చిన్నాడికి, దేముడి జరామరణాల విషయం అట్టే తల కెక్కకపోయినా, మందువిషయం బాగా తలకెక్కిపోయింది. మందు అంటే అదొక ప్రాణహాని కలిగించే పదార్థమనుకున్నాడు. ఈ విషయంలో విపరీత ప్రశ్నలు చెలరేగకుండా రామూ సంభాషణ మార్చి చిన్నాడిని యింటికి తీసుకుపోయాడు.

* * *

రాత్రి తొమ్మిది గంటలైంది. వాకిట్లో మంచంమీద వెల్లికిలా పడుకుని వినీలాకాశంలో, పండు వెన్నెల్లో, నల్లమేఘాల పందెపు పరుగుల నవలోకిస్తున్నాడు రామం. ఇంట్లో సామాన్ల సర్దుబాటు చప్పుడు ముగిసింది. గడలు వేస్తున్న చప్పుడు పూర్తైంది. గాజులచప్పుడు దగ్గరైంది. సంపెంగపూల వాసన గుఫ్‌మంది. కమల మంచంమీద కూచోని చెక్కయిస్తూ, తమలపాకులకి సున్నం రాసియిస్తోంది.

చెక్క నోట్లో వేసుకుంటూ "చిన్నాడు పడుకున్నాడా" అని అడిగాడు రామం.

ఆఁ—

"అయితే యిందాక దేముడిదగ్గర పెట్టిన మిఠాయి తీసుకురా. రుచి చూద్దాం."

"బాగానే వుంది. మీరు తిందామనే తెచ్చుకున్నారాయేం?"

"మరి దేముడు తింటాడనే తెచ్చాననుకున్నావా?"

"ఏమైనా అనండి, యిప్పుడు నేనివ్వదలచుకోలేను. ఉదయాన చిన్నాడికిద్దామని దాచేను."

"అదిగో చిన్నాడికే! ఆడవాళ్ళంతా పిల్లల్ని పెంచటంలో యిటువంటి చోట్లోనే తప్పుదారి త్రొక్కుతారు. పిల్లలమీద ప్రేమకొద్దీ, వారు కోరిందిచ్చి, చిరుతిళ్లకు అలవాటు చేసి, రోగాల పాలుచేసి, తిండిపోతులుగా తయారుచేస్తారు. వారు కోరిందిచ్చేయటమే ముద్దనుకుంటారు. అలా పెట్టటంవలన వచ్చే విపరీతాలను ఆలోచించరు."

"ఓస్! ఆ మాత్రానికే."

"ఆమాత్రమే నేమిటి. అదే మనకొంప తీస్తుంది."

"అయినా చూస్తూ, చూస్తూ యింట్లో కుఱ్ఱాడికి పెట్టకుండా తినేయటానికి మనస్సెల్లా వప్పుతుందండీ?"

"అదికాదు, కమలా! ఈవేళ ఒక్కరోజేగదా అని యిచ్చామంటే, యిక ప్రతిరోజూ అదే కావాలంటాడు. అసలే వాడిది కఫశరీరమా? దానికితోడు తీపి వస్తువులు యిచ్చామంటే, యింకేమన్నా

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి
కుష్ఠు, బొల్లి, సుఖ రోగాది
చికిత్సలకు నేడే సంప్రతించండి.
నకలు మందులు చూచి మోసపోకుడు.
అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీస్: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)
బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి
సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం
మొదలగు పట్టణములలో.

వుందీ? అంతేగాని నాకుమాత్రం ప్రేమ లేదనుకున్నావా?

"అదెవరన్నారు?"

"కాకపోతే మరేంటి? మనం అనుకునే చెప్పామా, అలాంటి వస్తువులు మందని, అవి తినకూడదని, తింటే చచ్చిపోతారని. ఈవేళ అదే వస్తువు వాడికిచ్చి ఫరవా లేదని ఋజువుచేస్తే యింక మనం వాడిని మభ్యపరచగలమా?"

"సరే లెండి, నా కెందుకొచ్చిన గొడవ. మీయిష్టం వచ్చినట్టే కానియ్యండి" అంటూ మిఠాయి తెచ్చియిచ్చేసింది.

రామం నిశ్చింతగా తినేసినా, కమల మాత్రం ముట్టుకోలేదు.

*　　*　　*

రామం ఆఫీసునుండి వచ్చి కాళ్లు, చేతులు కడుగుకొని వాలుకుర్చీలో కూర్చొని పేపరు చూసున్నాడు. కమల కాఫీ తెచ్చిపెట్టింది. కాఫీ పుచ్చుకొంటూ "చిన్నాడింకా బడినుంచి రాలేదూ?" అని అడిగాడు.

"ఈవేళ వాళ్ళ బడిలో ఏదో గారడీ వుందని మధ్యాహ్నం అణా అడిగి తీసుకు వెళ్లాడు. రావటం కొంచెం ఆలస్యం అవుతుందేమో" అని సమాధానం చెప్పేలోగా చిన్నాడు పరుగెత్తుకుంటూ వచ్చి సంచి రామంకిచ్చేసి కమల వడిలో కూలబడ్డాడు. తను గారడీలో చూచిన వింతలన్నీ ఏకరువు పెట్టడం ఆరంభించాడు.

"నాన్నా గారడీవాడు ఖాళీగ్లాసు చూపించి అరటిపండు తీశాడు నాన్నా. ఆవేళ నీవు మందని చెప్పావే అది మా మాస్టారు కిచ్చేడు నాన్నా" అని యింకా ఏవేవో ఏకరువు పెడుతున్నాడు.

"కమలా! వీడిని లోపలికి తీసుకువెళ్లి ముఖం కడిగి మంచిబట్టలువేసి తీసుకురా. పార్కుకి వెళతాం" అన్నాడు.

చిన్నాడితోపాటు కమల లోపలికి వెళ్లి చిన్నాడి కమీజు తీసి వంటిమీద చెయివేసి తీసుకు వెళ్తోంది. వళ్లు వేడిగా తగిలింది. చప్పున నుదుటిమీద చేయివేసి చూచింది. చాలా వేడిగా ఉన్నట్టు తోచింది. చేతనున్న కమీజాలో కంగారుగా చిన్నాడిని రామందగ్గరికి తీసుకు వెళ్లి "చిన్నాడికి జ్వరం తగిలినట్టుంది చూడండి" అంది. "ఏదీ యిలారా నాన్నా!" అంటూ దగ్గరగా తీసుకుని వంటిమీద చేయివేసి చూచాడు. "జ్వరం తగిలినట్టే వుంది. ఈ రాత్రి వాడికి అన్నం పెట్టకు. కాఫీ యివ్వు. నేనలా పార్కుకి వెళ్లి వస్తాను." "డాక్టరుదగ్గరకు తీసుకెడితే బాగుంటుందేమో?" "ఈ మాత్రం దానికే డాక్టరెందుకు? ఏదో వేడిచేసి వచ్చుంటుంది. ఈ పూట లంఖణంచేస్తే రేపటే తగ్గిపోతుంది" అని చెప్పి పార్కుకి బయలుదేరాడు.

కమల చిన్నాడితో యింటిలోకి వెళ్లింది. వంటింటిలో చిన్నాడు కమల ప్రక్కనే కూర్చొని గారడీ కబుర్లు చెపుతున్నాడు. కమల క్షణక్షణానికి చిన్నాడివంటిమీద చేయివేసి చూసుకుంటూంది. చిన్నాడికి నీరసం హెచ్చినట్లైంది. చిన్నాడి మాటల్లో చురుకుదనం తగ్గింది. నిద్ర వస్తోంది అన్నాడు. కమలకుమాత్రం నిశ్చయమైంది జ్వరం హెచ్చిందని. చేతుల్లో పని విడిచిపెట్టి పక్క వేసి చిన్నాడికి నిద్రపట్టేవరకూ కూర్చొని, తర్వాత వంట ప్రయత్నం చేసింది.

రామం పార్కునుండి వచ్చేసరికి చిన్నాడి జ్వరంగురించి చెప్పి డాక్టరును తీసుకురమ్మంది గాభరాగా. రామం చిన్నాడి ప్రక్కలో కూర్చొని చిన్నాడి వంటిమీద చేయివేసి "అంత గాభరా ఎందుకు అదే తగ్గిపోతుందిలే. అంతగా అవసరమైతే ఉదయమే డాక్టరును తీసుకువద్దాం" అన్నాడు.

"కాఫీ యిచ్చేవా?"

"లేదు."

"కాఫీ చేసి ఫ్లాస్కులో వుంచు. కాస్సేపటిలో జ్వరం తీవ్రత తగ్గుతుంది. తెలివి రాగానే యిద్దాం. నాకు వడ్డన చేయి." అంటూ తన గదిలోనికి పోయాడు.

భోజనం చేసివచ్చి "నీవు వెళ్ళి భోం చేయి, నేను చిన్నాడి దగ్గర కూర్చుంటాను."

"నాకేం ఆకలిగా లేదండీ"

"ఈ మాత్రం దానికే బెంగ పెట్టుకుంటే ఎలా చెప్పు? నా మాట విని వెళ్ళి భోజనం చేయి."

రామం మాటలు కాదనలేక వంటింటిలోకెళ్ళిందేగాని, ఏమి పెట్టుకుందో, ఏమి తిన్నదో తనకే తెలియని పరిస్థితి యేర్పడింది. ఏదో రెండు మెతుకులు ఎంగిలి పడి యివతలికి వచ్చేసింది.

రాత్రి పదైంది. చిన్నాడికి కొంచెం తెలివి వచ్చినట్లైంది. కళ్ళు విప్పి ఎవరి కోసమో ఎదురుచూస్తున్నాడు. రామం అడిగాడు "ఏం కావాలి నాన్నా!" అని. "అమ్మ" అన్నాడు నీరసంగా. ప్రక్కనే వున్న కమల "ఏంబాబూ!" అంది. "ఆకలిగావుందే అన్నం పెట్టవూ?" "జ్వరంగా వుంది అన్నం తినకూడదు. కాఫీ త్రాగితే తగ్గిపోతుంది. రేపు జ్వరం తగ్గిపోతే అన్నం తిందువుగానీ." అని నచ్చచెప్పాడు రామం. కమల ఫ్లాస్కులో కాఫీ గ్లాసులో పోసియిచ్చింది. కాఫీ త్రాగి చిన్నాడు పడుకున్నాడు. ప్రక్కనే కమల పడుకొంది. వాలు కుర్చీ వేసుకుని రామం ఏదో పుస్తకం చూస్తున్నాడు. కమలకు పరి పరి విధాల ఆలోచనలు పరుగిడుతున్నాయి. తెల్లారేసరికి చిన్నాడికి జ్వరం తగ్గుతుందో లేదో...

తగ్గకుంటే డాక్టరుని తీసుకువస్తే బాగుంటుందేమో... కానీ డాక్టరుని తీసుకురావటం గురించి చిన్న అనుమానం అడ్డం తగిలింది. ఊరిలో మసూచిహడావుడి మూలాన్ని మూడురోజులు చూచిన తర్వాత డాక్టరుని తీసుకువస్తే బాగుంటుందేమో అనుకుంది. ఇంతలో చిన్నాడి మూలుగు వినపడింది. ఆలోచనలన్నీ ఒక్కసారి ఆగిపోయాయి. రామం చదువుతూన్న పుస్తకం మూసి వెనకకు తిరిగి చిన్నాడి వంక చూస్తున్నాడు.

"నాన్నా గారడీవాడు...గోపీగాడు ఉంగరం దాచేశారు నాన్నా. అది మేస్టారుగారి జేబులో కెళ్లింది నాన్నా.. ఒరే రంగా! నాపలక పగలగొట్టేవు కదూ? మానాన్నతో చెప్తానుండు." అని ఏమేమో పలవరిస్తున్నాడు.

చిన్నాడిఒళ్లు అగ్నిగుండం అయిపోతూంది. కళ్లు చింతనిప్పుల్లా గున్నాయి. స్మారకం లేకుండా పడివున్నాడు. జ్వరం తీవ్రత హెచ్చింది. కమల అలా కళ్లప్పగించి చిన్నాడిని చూస్తూంది. తనకు తెలియకుండా రెండు కన్నీటి చుక్కలు రాలేయి. ఆవేదన అధికమైంది. ఆందోళన అంచులు దాటింది.

మాతృహృదయం తల్లడిల్లి పోయింది. "చిన్నా!......" అంటూ లేపింది. చిన్నాడు కొంచెమైనా చలించలేదు. అంతవరకూ చలించని రామం చిన్నాడి స్థితికి ఆందోళనపడ్డాడు. అతని హృదయం కూడ బింకం తప్పింది. ఏమి చెయ్యడానికీ కాళ్లు చేతులు ఆడని పరిస్థితి యేర్పడింది. ఇద్దరూ చిన్నాడికి చెరోప్రక్క కూర్చున్నారు. డాక్టరుని తీసుకురమ్మని కమల రామంని తొందరపెట్టింది. రామం నిర్జీవప్రతిమలా వెళ్లి డాక్టర్ని పిలుచుకువచ్చేడు. డాక్టరు చిన్నాడిని చూస్తున్నంతసేపూ కమల డాక్టరు ముఖకవళికలను గమనిస్తోంది. డాక్టరు ఏమి చెప్తాడా అని చెవులు విడిచిపెట్టాడు రామం. డాక్టరు కమల పొందుతూన్న భయాన్ని గమనించి "ఏం ఫర్వాలేదు. తగ్గిపోతుంది. ఇంజక్షను యిస్తాను" అని చెప్పి యింజక్షనిచ్చాడు. డాక్టరుతోపాటు రామం బయటికి నడిచేడు. వాళ్లు బయటికి నడవగానే కమల చిన్నాడిప్రక్క కుడిగాలిలా వాలింది. డాక్టరు వీధిలో రామంతో "అబ్బాయి పరిస్థితి చాలా ప్రమాదస్థితిలో వుంది. మీరు కాస్త కనిపెట్టి మెలకువతో చూస్తుండాలి. ఆస్పత్రికివస్తే మందు, మాత్రలు యిస్తాను" అని హేండ్ బేగ్ పుచ్చుకొని వెళ్లాడు. రామం లోపలికి రాగానే "డాక్టరు ఏమన్నారు?" అని అడిగిందాతృతగా కమల. "ఫర్వాలేదన్నారు." అన్నాడు గంభీరంగా.

"చిన్నాడిని జాగ్రత్తగా చూస్తూండు" అని చెప్పి డాక్టరుదగ్గరకు పోయాడు. డాక్టరు మందులిస్తూ, వాడే విధానం చెప్పాడు. రామం రాకకోసం గుమ్మంలో ఎదురు చూస్తోన్న కమల రామం చేతులో మందుసీసా తీసుకుని లోపలికి వెళ్లింది. చిన్నాడి నోటిలో మందుపోశారు.

చిన్నాడు ఆ మతిలేని పరిస్థితిలో ఆ

"లక్స్ టాయిలెట్ సబ్బు

మనోహరమైన సువాసనతోగూడిన
ఈ తెల్లటి శుద్ధ సబ్బుతో మీ చర్మమును
మనోహరముగా నుంచుకొనండి!
సినిమా తారలకు సౌందర్యము నిచ్చు సబ్బు
LTS. 324-X30 TL

మందు త్రాగేశాడు. చిన్నాడి కదలికలకోసం ఎదురు చూస్తున్నారు. జ్వరం తీవ్రత తగ్గినట్టేమీ కనిపించలేదు. ఆ రెండు హృదయాలు భయం, ఆవేదన, ఆందోళనలతో తల్లడిల్లి పోతున్నయి. చిన్నాడిని మధ్య పెట్టుకుని ఆ రాత్రంతా రెప్ప వాల్చలేదు. మరి మూడు గంటలు దాటిన తర్వాత, మళ్ళీ చిన్నాడి నోటిలో మందు పోశారు. తెల్లవారింది. డాక్టరు యిచ్చిన యింజక్షను ఆ రెండు మోతాదుల మందు చిన్నాడి పరిస్థితిని ప్రమాదావస్థనుండి తప్పించ గలిగేయి. చిన్నాడి శరీరం కొంచెం చల్లబడింది. కళ్ళు విప్పాడు. "అమ్మా!" అన్నాడు నీరసంగా. "ఏం నాన్నా?" అంది ప్రక్కనే ఉన్న కమల. "ఆకలవుతూందే?" అన్నాడు. రామం వైపు చూచింది కమల. "మందువేళైంది, మందిచ్చితర్వాత కాఫీ యిద్దాం" అన్నాడు రామం.

"మందు" మాట విన్నాడు. గట్టిగా అరిచాడు. "నాకు మందు వద్దు. నేను మందు తినను. మందు తింటే చచ్చిపోతాను" అన్నాడు. ఆ పసిహృదయానికి యేర్పడ్డ పూర్వపు అభిప్రాయాన్ని పురస్కరించుకుని. రామంకి వళ్ళంతా ముచ్చెమటలు పోసినయి. తను ఆశించిన ఆదర్శం యిలా తారుమారవుతుందనుకోలేదు. ఇప్పుడు తనేం చెయ్యాలి? తనకేమీ తోచలేదు. మళ్ళీ మందు నోటికందించాడు.

"ఉహుం నేను త్రాగను. ఇది దేవుడికియ్యి" అన్నాడు పట్టుదలతో. ఎంత బోధపరిచినా చిన్నాడు వినే పరిస్థితిలో లేడు. రామం కేమీ చేయటానికీ తోచలేదు. కమల యీ పరిస్థితినంతా చూచి కొయ్యబారిపోయింది. చేసేదిలేక కాస్సేపు మౌనంగా కూర్చున్నారు. చిన్నాడికి మళ్ళీ నీరసమధికమైంది. చిన్నాడు మళ్ళీ కాఫీ యిమ్మని అడగలేదు. ఒకవేళ యిమ్మంటే అందులో ఏ మందు కలిపేసి యిచ్చేస్తారో, తనేమై పోతాడో" అని అసలు అడగటం మానేశాడు. "చిన్నా కాఫీ యివ్వనా?" అన్నాడు మళ్ళీ రామం. "ఊహుం" అని నిరాకరించాడు. కమల చిన్నాడిని వడిలో కూచోబెట్టుకుని, "మా చిట్టివి కదూ, కాఫీ త్రాగు నాన్నా" అని బ్రతిమాలింది. చిన్నాడు మొదట్లో అంగీకరించినా మందుసంగతి మళ్ళీ జ్ఞాపకంవచ్చి కాఫీ నోటిదగ్గరకు తెచ్చేసరికి నోరు మూసేశాడు. ఇక ఏ విధంగా నచ్చచెప్పాలో వాళ్లకర్థంకాలేదు. చిన్నాడు ఆహారంలేక చాల నీరసించిపోయాడు. డాక్టరు సలహాప్రకారం నాలుగో మోతాదు యిచ్చేవేళకూడా దాటిపోయింది. చిన్నాడిదగ్గరకు ఏది తీసుకుని వెళ్లినా మందని భ్రమించి నిషేధిస్తున్నాడు. మందు పుచ్చుకోకపోవటం, ఆహారం లేకుండా వుండటం, చిన్నాడి పరిస్థితి రాత్రిలా మారిపోయింది. కమల పూర్తిగా గుండె జారవిడిచింది. చిన్నాడిని చూస్తూ అలా కూర్చుండిపోయింది. ఒక్క రోజులో చిన్నాడిలో కలిగిన ఆందోళన పరిస్థితితో కమల రెండు మాసాలు జబ్బుపడ్డ మనిషిలా మారిపోయింది. చిన్నాడు మళ్ళీ పలవరింతలు ప్రారంభించాడు. "తాతయ్యా! చూడు తాతయ్యా. అమ్మా నాన్న నాకు మందు యిస్తారట—మందిస్తే చచ్చిపోనూ—నీవు రావు తాతయ్యా? పిప్పరమెంట్లు తీసుకువస్తావు కదూ?" యీ పలవరింతలు విన్న రామం డాక్టరుదగ్గరకు వెళ్లి జరిగిన సంగతంతా చెప్పాడు. డాక్టరు వచ్చి మళ్లీ యింజక్షనిచ్చి పరిస్థితి బాగులేదని చెప్పి, పెదిమె విరిచి వెళ్లాడు. రామం వెంటనే మామగారికి వైరుయిచ్చాడు. చిన్నాడు కళ్ళుమూసుకునే తాతయ్య కావాలన్నాడు. "వస్తున్నారు బాబూ" అంది కమల.

రామంకి చిన్న ఆలోచన తట్టింది. మామగారిని స్టేషనుదగ్గర కలుసుకుని సంగతంతా చెప్పి, డాక్టరిచ్చిన మాత్రలను తను తెచ్చిన పిప్పరమెంట్లుగా చిన్నాడికిస్తే, మందు ఓ విధాన లోపలికి వెళ్తుందని ఆశించారు. ఈ ఆలోచన కమలతో చెప్పాడు. ఆమె సరే అంది. మామగారు వచ్చే ట్రయిన్ ఊహించి రామం స్టేషనుకు వెళ్లాడు.

రామం స్టేషన్‌కి బయలుదేరిన కొద్ది క్షణాలలోనే చిన్నాడి పరిస్థితి విషమించింది. తన ప్రక్కనున్న బట్టను చించేస్తున్నాడు. "అమ్మా, నాన్నా" అని కేకలు వేస్తున్నాడు. కాళ్ళు చేతులు కొట్టుకుంటున్నాడు. పసి హృదయం గింజుకుంటోంది. కమల క్షణక్షణానికి గుమ్మంవద్దకెళ్ళి చూస్తోంది. కాని యింతకీ వాళ్ళు రావటం లేదు. కమల నిలువునా నీరైపోయి చిన్నాడి ప్రక్కలో పడిపోయింది. చీకటి పడింది. సందె దీపం వెలిగించింది. చిన్నాడి కదలికలు పలవరింపులు తగ్గిపోయాయి. చిన్నాడి ముఖంలో ముఖం పెట్టుకుని చూస్తోంది. చిన్నాడి శరీరం పైని చమట కనిపించింది. కాళ్ళు చల్లగా తగిలేయి. గాబరాతో వళ్లంతా తడిమింది. వళ్ళంతా చమటగా కనిపించింది. ఇంటిలో దీపం గిజ గిజ కొట్టుకుంటూంది. కమల హృదయం అలానే గింజుకుంటూంది. రామం మామగారితో సహా యింట్లో అడుగుపెట్టే సరికి కమల కెవ్వుమనటం దీపం ఆరిపోవటం అంధకారమలముకోవటం ఒక్కసారి జరిగేయి. ★